విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189



TITLE Code TEL TEL12230

మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA

హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల మంగళవారం 24 సెప్టెంబర్ 2024 పేజీలు : 5 వేల : 2.00


## దూల్ పేట లో గంజాయితో పాటు నగదు పట్టివేత



**హైదరాబాద్ ఇన్చార్జి భాస్కర్ చారి, సెప్టెంబర్ 24, (మనవార్త)** హైదరాబాద్ అప్పర్ ధూల్‌పేట్ బలరాంగల్లీలో ఒక ఇంట్లో మహిళ గంజాయి అమ్మకాలు జరుపుతుందనే సమాచారం మేరకు ఎక్సైజ్ ఎస్ టి ఎఫ్ సిబ్బంది సోమవారం తనిఖీలు నిర్వహించారు. సంధ్యాబాయ్ అనే మహిళ నుంచి 1.863 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. గంజాయి అమ్మకాలు జరుపగా వచ్చిన రూ.62 వేల నగదును కూడ ఎస్ టి ఎఫ్ సిబ్బంది స్వాధీనం చేసుకున్నారు. సంధ్యాబాయ్‌కి గంజాయి సరఫరా చేసిన అభిషేక్ సింగ్,సంజన బాయ్,రాజ్ నందిని సింగ్,అతిష్ సింగ్‌లపై కూడ కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సూపరిండెంట్ ఎస్టిఎఫ్ టీమ్ లీడర్ నంద్యాల అంజి రెడ్డి తెలిపారు.

### తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్రెడ్డిని కలిసిన
## మహేశ్ బాబు దంపతులు



**మన వార్త** కథానాయకుడు మహేశ్ బాబు దంపతులు తాజాగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్రెడ్డిని కలిశారు. వరద బాధితుల సహాయార్థం ప్రకటించిన రూ.50 లక్షల చెక్కును సీఎంకు అందజేశారు.దీనికి సంబంధించిన ఫొటోలు నెట్టింట వైరల్గా మారాయి. పొడవాటి జుత్తు, గడ్డంతో మహేశ్ న్యూలుక్ అభిమానులను ఆకట్టుకుంటోంది. తన తదుపరి చిత్రం ఎస్ఎస్ఎంబి29లో ఆయన ఈ లుక్లో కనిపించనున్నారని సమాచారం. మహేశ్బాబు, రాజమౌళి దర్శకత్వంలో ఎస్ఎస్ఎంబి 29 తెరకెక్కనుంది. భారతీయ చిత్ర పరిశ్రమలో ఇప్పటివరకూ చూడని సరికొత్త ప్రపంచాన్ని రాజమౌళి ఆవిష్కరించబోతున్నారని రచయిత విజయేంద్రప్రసాద్ గతంలో ఓ ఇంటర్వ్యూలో తెలిపారు. అమెజాన్ అడవుల నేపథ్యంలో సాగే ఈ కథలో పలువురు విదేశీ నటులు కనిపించనున్నారు. భారతీయ భాషలతో పాటు, విదేశీ భాషల్లోనూ దీనిని అనువదించనున్నారు. దుర్గా ఆర్ట్స్ కె.ఎల్.నారాయణ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. దీనికి 'గరుడ' అనే టైటిల్ను అనుకుంటున్నట్లు టాక్. మహేశ్కు సంబంధించి మొత్తం ఎనిమిది లుక్స్ను జక్కన్న టీమ్ రెడీ చేసినట్లు టాక్.

# దోషాలు అన్నీ పోయాయి
## తిరుమల లడ్డూను భయం లేకుండా తినండి




**మన వార్త** కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి లడ్డూ ప్రసాదంపై తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు కీలక ప్రకటన చేసింది. దోషాలు, దుష్ఫలితాలను తొలగించి శ్రీవారి లడ్డూ పవిత్రతను పునరుద్ధరించామని టీటీడీ తెలిపింది.భక్తులు తిరుమల లడ్డూను ఎలాంటి భయం, అనుమానం లేకుండా తినొచ్చన్నారు. లడ్డూ అపవిత్రం కావడంతో తిరుమలలో శాంతియాగం, సంప్రోక్షణ హోమాలు నిర్వహించామని తెలిపారు. తిరుపతి లడ్డూపై ఇప్పుడు ఎలాంటి సందేహాలు అక్కర్లేదని.. నాణ్యమైన నెయ్యితో లడ్డూ తయారీ చేస్తున్నామని తెలిపారు. కాగా, గత వైసీపీ ప్రభుత్వ హయాంలో తిరుపతి లడ్డూ కల్తీ జరిగిందని సీఎం చంద్రబాబు నాయుడు సంచలన ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే.లడ్డూ తయారీలో ఉపయోగించే నెయ్యిలో జంతు నూనె, పంది కొవ్వు ఉపయోగించారని ఆరోపించారు. ప్రముఖ పుణ్యక్షేత్రమైన తిరుపత్తి లడ్డూ కల్తీ జరిగిందన్న చంద్రబాబు వ్యాఖ్యలు దావనంలా వ్యాప్తి చెంది దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి. శ్రీవారి లడ్డూ ప్రసాదం కల్తీ జరిగిందన్న వార్తల నేపథ్యంలో భక్తులు మనోభావాలను దృష్టిలో పెట్టుకుని టీటీడీ చర్యలకు దిగింది. ఈ క్రమంలోనే తిరుమలలో శాంతి యాగాలు, సంప్రోక్షణ హోమాలు చేసి లడ్డూ ప్రవిత్రతను టీటీడీ తిరిగి పునరుద్ధరించింది.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


## గాంధీ ఆస్పత్రి వద్ద ఉద్రిక్తత




**మన వార్త** గాంధీ ఆసుపత్రిలోకి వెళ్లేందుకు యత్నించిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సంజయ్, మాగంటి గోపీనాథ్ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.రాష్ట్రంలోని వైద్య, ఆరోగ్య సేవలపై అధ్యయనం కోసం ఇటీవల భారాస కమిటీ వేసింది. వైద్యులైన సంజయ్, రాజయ్య, మెతుకు ఆనంద్ ఇందులో సభ్యులుగా ఉన్నారు. వైద్య, ఆరోగ్య సేవలపై నివేదిక ఇవ్వాలని ముగ్గురిని ఆ పార్టీ ఆదేశించింది. ఈ క్రమంలో సోమవారం కమిటీ సభ్యులు గాంధీ ఆసుపత్రికి వెళ్లాలని భావించారు. మరోవైపు పోలీసులు వారిని లోనికి అనుమతించలేదు. దీంతో అక్కడ ఉద్రిక్తత నెలకొనడంతో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.


## సింగరేణి కార్మికులను ప్రభుత్వం మోసం చేస్తున్నది : కేటీఆర్




**మన వార్త** సింగరేణి కార్మికులను రాష్ట్ర ప్రభుత్వం మోసం చేస్తున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు.లాభాల వాటాలో 33% బోనస్ ఇవ్వాల్సి ఉండగా, 16.9% మాత్రమే ఇచ్చారని అన్నారు. ఆదివారం తెలంగాణ భవన్‌లో మీడియాతో ఆయన మాట్లాడారు. సింగరేణి లాభాలు రూ.4,701 కోట్లు అని ప్రభుత్వమే చెప్పిందని, అందులో 33% అంటే రూ.1,551 కోట్లు కార్మికులకు ఇవ్వాల్సి ఉండగా, రూ.796 కోట్లు మాత్రమే ఇచ్చారని పేర్కొన్నారు. కాంగ్రెస్ కుట్రపూరిత వైఖరిపై ఏఐటీయూసీ, సీపీఐ నేత, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కూడా సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.సింగరేణి కార్మికులు దీనిపై పోరాడకపోతే బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు సింగరేణిని ప్రైవేటుపరం చేస్తాయని అన్నారు. కాగా, అమృత్ టెండర్లలో తప్పు జరిగిందా లేదా అని తేల్చడానికి తాను ఎక్కడికైనా వచ్చేందుకు సిద్ధంగా ఉన్నానని కేటీఆర్ ప్రకటించారు. సీఎం, మంత్రులు, అధికారులు కూడా రావాలని అన్నారు. దమ్ముంటే మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తన సవాల్‌ను స్వీకరించాలని కేటీఆర్ డిమాండ్?చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే వచ్చే వారం తానే ఢిల్లీకి వెళ్లి సెంట్రల్ విజిలెన్స్ కమిషన్‌కు ఫిర్యాదు చేస్తానని చెప్పారు.

## త్వరలోనే రేషన్ కార్డులు

ఇచ్చే ప్రక్రియ మొదలు: ఆది శ్రీనివాస్




మన వార్త తెలంగాణ రాష్ట్రంలో అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు ఇచ్చే ప్రక్రియ త్వరలోనే ప్రారంభమవుతుందని ప్రభుత్వ విప్, వేములవాడు ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు.వేములవాడ పట్టణంలోని ఓ గార్డెన్ లో ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సమక్షంలో బిఆర్ఎస్ నాయకుడు, పట్టణ ముస్లిం మైనార్టీ అధ్యక్షుడు మహ్మమద్ అక్రమ్ సుమారు 200 మంది సభ్యులతో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారందరికీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీ లోకి ఆహ్వానించారు ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్. బీజేపికి వ్యతిరేకంగా లోక్ సభలో ప్రతిపక్ష నేతగా రాహుల్ గాంధీ చేస్తున్న పోరాటానికి మద్దతు ఇస్తూ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ వచ్చే విధంగా కృషి చేయాలని ఎమ్మెల్యే అన్నారు.మన దేశం సెక్యులర్ దేశం.. ఇక్కడ హిందులు, ముస్లింలు సోదర భావంతో ఉంటారు. గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముస్లింలకు 4శాతం కల్పించారు. వేములవాడ పట్టణంలో అసంపూర్తిగా ఉన్న శాదిఖాన నిర్మాణం పూర్తి చేస్తామని ఆయన అన్నారు. స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరాలని అన్నారు ఆది శ్రీనివాస్. దానికోసం ప్రతి ఒక్కరు శుశక్తులైన సైనికులుగా పనిచేయాలని కాంగ్రెస్ కార్యకర్తలకు పిలుపిచ్చారు. నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ల కింద ఆర్థిక సహాయం, రేషన్ కార్డుతో పాటు హెల్త్ కార్డులు కూడా త్వరలోనే అందిస్తున్నామని అన్నారు.

## యూట్యూబ్ ఛానల్స్ కి చిన్న పత్రికలకి ఆర్ఎన్ఐ రిజిస్ట్రేషన్ తప్పనిసరి

- యూట్యూబర్స్ జర్నలిజం నైతిక ప్రమాణాలకు కట్టుబడి ఉండాలి...
- తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కే శ్రీనివాసరెడ్డి...




**హైదరాబాద్ ఇన్చార్జి భాస్కర్ చారి, సెప్టెంబర్24,(మనవార్త)** యూట్యూబ్ న్యూస్ చానల్స్ గుర్తింపు అక్రిడిటేషన్ల జారీ, తదితరాలకు, నియమ నిబంధనలు, అనుసరించాల్సిన విధివిధానాలపై, తెలంగాణ మీడియా అకాడమీ సోమవారం హోటల్ టూరిజం ప్లాజా లో చైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న ప్రముఖ సంపాదకులు, సీనియర్ జర్నలిస్టులు, యూట్యూబ్ చానెల్స్ నిర్వాహకులు పలు సూచనలు చేశారు.రౌండ్ టేబుల్ సమావేశంలో దాదాపు 50 మంది సీనియర్ జర్నలిస్టులు, సంపాదకులు, యూట్యూబ్ ఛానల్ ప్రతినిధులు వాటి వ్యవస్థాపకులు హాజరయ్యారు. పత్రికలకు ఆర్ఎన్ఐ రిజిస్ట్రేషన్, టీవీ చానల్స్ కు మినిస్ట్రీ ఆఫ్ ఇన్ఫర్మేషన్ & బ్రాడ్కాస్టింగ్ గుర్తింపు, కంపెనీ ఆక్ట్ కింద నమోదు కావటం యూట్యూబ్ న్యూస్ చానెల్స్ కి కూడా అవసరమని అభిప్రాయపడ్డారు. న్యూస్ వెబ్సైట్లకి కూడా అలాంటి నియమనిబంధనలే ఉన్నాయన్నది గుర్తు చేశారు. యూట్యూబ్ ఛానల్స్ గుర్తింపుకు అనుసరించాల్సిన అంశాల పై ఈ కార్యక్రమంలో సుదీర్ఘ చర్చ జరిగింది. అకాడమీ ఇలాంటి సమావేశం ఏర్పాటు చేయడం పట్ల సమావేశంలో పాల్గొన్న వాళ్ళందరూ హర్షం వెలిబుచ్చారు. ఇంకా దీనిపై నిర్దిష్ట చర్యలు జరపడానికి మరిన్ని చర్చలు జరపాలని, రౌండ్ టేబుల్ లో పాల్గొన్న వారు అభిప్రాయపడ్డారు. ఇలాంటి కార్యక్రమాల నిర్వహణలో ఇది మొదటిదని మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ అంశం పై ఇంకా లోతైన చర్చ జరగాల్సి ఉందన్నారు. భావస్వేచ్ఛకు ఉన్న పరిమితులకు లోబడి, జర్నలిజం వృత్తికి అనుగుణంగా, ఎప్పటికప్పుడు వార్తలు, చర్చా గోష్టిలు, ఇంటర్వ్యూలు, ప్రత్యేక కథనాలు ప్రసారం చేస్తున్న యూట్యూబ్ సంస్థలను మాత్రమే మీడియా సంస్థలుగా గుర్తించవచ్చనే అభిప్రాయం వ్యక్తం అయ్యింది. సబ్ స్కయిబర్స్, వ్యూస్ ని ప్రధాన క్రైటేరియగా తీసుకోరాదని, ఎందుకంటే అంగట్లో సరుకుల్లాగా వాటి విక్రయం జరుగుతుందని పలువురు అభిప్రాయ పడ్డారు. వ్యక్తిగత ఎజెండాలతో, ద్వేషాలతో, కక్ష్యపూరిత ధోరణులతో, సమాజాన్ని తప్పు ద్రోవ పట్టించే వైఖరితో ప్రసారాలు చేస్తున్న వారిని పరిగణలోకి తీసుకోకపోవడం మంచిదనే అభిప్రాయం వ్యక్తం అయ్యింది. యూట్యూబర్స్ చేస్తున్న ప్రసారాలు జర్నలిజం నైతిక ప్రమాణాలకు కట్టుబడి ఉండాల్సిన అవసరం ఉంటుందనే అభిప్రాయం వ్యక్తం అయ్యింది. సియాసత్ మేనేజింగ్ ఎడిటర్, ఎమ్మెల్సీ ఆమెరలి ఖాన్, ఆంధ్రజ్యోతి ఎడిటర్ కే. శ్రీనివాస్ , ముఖ్యమంత్రి సి పి ఆర్ ఓ, అయోధ్య రెడ్డి, మీడియా అకాడమీ పూర్వాధ్యక్షులు అల్లం నారాయణ, ప్రముఖ జర్నలిస్టులు దిలీప్ రెడ్డి, కట్టా శేఖర్ రెడ్డి, పద్మజా షా, ఎం. ఏ. మాజీద్, కరుణాకర్ దేశాయ్, జర్నలిస్ట్ నాయకులు విరహత్ అలీ, సోమయ్య, పలు యూట్యూబ్ ఛానళ్ల ప్రతినిధులు, సమాచార శాఖ జాయింట్ డైరెక్టర్ జగన్, మీడియా అకాడమీ సెక్రటరీ వెంకటేశ్వరరావు, తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

# ఏఐటీయూసీ రాష్ట్ర మహాసభలో కూనంనేని ప్రసంగం




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 23( మన వార్తా ప్రతినిధి )**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం ఏఐటీయూసీ అనుబంధ ఆటో క్యాబ్ అండ్ ప్రైవేట్ డ్రైవర్స్ యూనియన్ రాష్ట్ర మహాసభ కొత్తగూడెం క్లబ్లో ఆదివారం నిర్వహించారు. ఏఐటీయూసీ జాతీయ నాయకుడు వి ఎస్ బోసు గారు పథకాన్ని ఎగురవేసినారు. కూనంనేని మాట్లాడుతూ ఆటో క్యాబ్ కార్మికుల్ని సంక్షేమ బోర్డు తరహాలో వీరికి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సంక్షేమ బోర్డు ఏర్పాటుకు పోరాడాలి కంచర్ల జమలయ్య అధ్యక్షతన ఏర్పాటైన సభలో సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా ఏఐటీయూసీ నాయకులు వెంకటేష్ నరాటి ప్రసాద్ సారయ్య వెంకటేశ్వరరావు సలీం , సలిగంటి శ్రీను , రేసు ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరూ కల్యాణ లక్ష్మీ పథకాన్ని వినియోగించుకోవాలి



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్, 23, (మన వార్త)**

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా కుత్బుల్లాపూర్ మండల రెవెన్యూ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమానికి ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై 372 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మీ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ మాట్లాడుతూ ఆడపిల్లల పెళ్లి పుట్టినింటి వారికి భారం కాకూడదని ప్రభుత్వం అందజేస్తున్న కల్యాణ లక్ష్మీ / షాది ముబారక్ పథకాన్ని అర్హులైన ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎమ్మార్వో అబ్దుల్ రెహమాన్ ఖాన్, ఆర్ఐ విజయ్, ఖలీం తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతి లడ్డు అపవిత్రం చేసిన వారిని శిక్షించాలి



**గజ్వేల్ సెప్టెంబర్ 23(మన వార్త ప్రతినిధి జీ మురళి)**

తిరుపతి లడ్డు అపవిత్రం చేసిన వారిని వెంటనే శిక్షించాలని నిరసన వ్యక్తం చేసిన హైందవ సంఘాల ఐక్యవేదిక సోమవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలో శ్రీ వెంకటేశ్వర ఆలయం నుండి ఇందిరాపార్క్ చౌరస్తా మీదుగా అంబేద్కర్ చౌరస్తా వరకు దేవాలయాల జేఏసీ, హైందవ సోదరులు, హైందవ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ర్యాలీగా బయలుదేరి అంబేద్కర్ చౌరస్తా వద్ద బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్ లో సిఐ సైదాకు పిర్యాదు పత్రం అందజేశారు ఈ సందర్భంగా పురోహితులు దేశపతి రాజశేఖర శర్మ, శేషం శ్రీనివాసచార్యులు, వెంకటేశ్వర ఆలయం చైర్మన్ బుక్క రమేష్ మాట్లాడుతూ హిందువులు ఎంతో పవిత్రంగా భావించే కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి ప్రసాదం లడ్డు అపవిత్రం చేసిన వారిని వెంటనే శిక్షించాలని కోరుతూ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని, తిరుమల తిరుపతి లడ్డు అపవిత్రం చేసిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

# సర్వే నంబర్ 523 లో పట్టా సర్టిఫికెట్లు అప్పగించిన వారికి ఇండ్లు ఇవ్వాలి



**మహబూబ్ నగర్. సెప్టెంబర్ 23. (మన వార్త ప్రతినిధి ) :**

మహబూబ్ నగర్ అర్బన్ మండల తహసీల్దార్ శ్రీ వి గాన్సీరాం నాయక్ కి వారి కార్యాలయంలో సోమవారం టిపిజెఎసి, టియఫ్టియు ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. వినతి పత్రంలో ఈ కింది అంశాలను పొందుపరిచినట్టు నాయకులు తెలిపారు. 523 సర్వే నంబర్ లో ఇంటి పట్టా సర్టిఫికెట్ కలిగిన వారినుండి 2018 సంవత్సరంలో మహబూబ్నగర్ అర్బన్ మండల తహసిల్దార్ కార్యాలయం వారు ఇంటి పట్టా సర్టిఫికెట్లను స్వాధీనం చేసుకున్నారు. వీరికి విచారణ జరిపి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేస్తామని అధికారులు హామీ ఇచ్చారు. ప్రభుత్వ అధికారుల హామీని నమ్మి పట్టాదారులు తమ పట్టా సర్టిఫికెట్లను తాసిల్దార్ కార్యాలయంలో సమర్పించారు. ప్రభుత్వ అధికారులు విచారణ జరిపి 887 మంది డబల్ బెడ్ రూమ్ ఇండ్లు పొందుటకు అర్హులుగా నిర్ధారిస్తూ జిల్లా కలెక్టర్ గా రోనాల్డ్ రోస్ట్ ఉన్నప్పుడు జాబితాను రూపొందించారు. వాస్తవానికి డబల్ బెడ్ రూములు పొందుటకు వీరు అర్హులు. కానీ వీరికి ఇవ్వకుండా గత ప్రభుత్వంలో తీవ్ర అవినీతికి, అక్రమాలకు పాల్పడ్డారని టిపీ జెఎసి, టిఎఫ్ టియు నాయకులు ఆరోపించారు. డబల్ బెడ్ రూమ్ ఇండ్ల అక్రమాలలో గతంలో అధికారంలో ఉన్న ప్రజాప్రతినిధులు, ప్రతిపక్ష, విపక్షా, వామపక్ష, పార్టీల నాయకులు మరియు మీడియా, ప్రజాసంఘాలలో పలుకుబడి ఉన్నవాళుకుమ్మక్కై సొంత ఆస్తి పంచుకున్నట్టు డబల్ బెడ్ రూమ్ ఇళ్లను పంచుకున్నారని వారు ఆరోపించారు. తమ ఇంటి పట్టా సర్టిఫికెట్లను ప్రభుత్వానికి స్వాధీనపరిచి డబల్ బెడ్ రూమ్ వస్తాయని ఆశతో పేదలు ఆరు సంవత్సరాలుగా నిరీక్షిస్తున్నారని వారు తెలిపారు. వీరిలో వితంతువులు, వికలాంగులు, అనారోగ్య పీడితులు, రోజువారి కూలీ చేసుకునే వాళ్ళు ఉన్నారని తెలిపారు. వినతి పత్రాన్ని తీసుకున్న తాసిల్దార్ డిమాండ్స్ పై విచారణ జరిపి న్యాయం చేస్తానని హామీ ఇచ్చినట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిజేఏసీ జిల్లా కోకన్వీనర్ పి యాదగిరి, జి గట్టన్న, టి ఎఫ్ టి యు ఉమ్మడి జిల్లా అధ్యక్షులు పి విజయకుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ఎం ఖలీల్, మహబూబ్నగర్ పట్టణ కార్యదర్శి జలాల్ పాస తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ జరుగుతుంది ఎమ్మెల్యే

**శంకరపట్నం, సెప్టెంబర్ 23 (మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**

అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ జరుగుతుందని, ఎవరూ కూడా అపోహలు చెందవద్దని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. సోమవారం శంకరపట్నం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించి పంచాయతీ కార్యదర్శులకు పలు సూచనలు చేశారు. అనంతరం రైతు వేదికలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ మహోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్లు తయారుచేసిన వంటకాలను పరిశీలించారు. చిన్నారులు, గర్భిణీలు బాలింతలకు అంగన్వాడీ కేంద్రాలలో పోషక పదార్థాలు అందిస్తున్నామని తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 37మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ జరుగుతుందని, ఎవరు అధైర్య పడద్దని అన్నారు. రైతులు ఎవరూ కూడా అపోహలు చెందవద్దని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్, కొత్తగట్టు మత్స్యగిరింద్ర స్వామి దేవస్థానం చైర్మన్ ఉప్పుగళ్ల మల్లారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి గట్టు తిరుపతి గౌడ్, మండల బీసీ సెల్ ప్రెసిడెంట్ నాంపల్లి తిరుపతి, ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ బొజ్జ చంద్రమౌళి, జిల్లా మహిళా నాయకురాలు కవ్వ పద్మ, మండల ప్రధాన కార్యదర్శి దుర్గపు తిరుపతి, ఎంపీవో ప్రభాకర్, తహసిల్దార్ భాస్కర్, ఐసిడిఎస్ సూపర్వైజర్ కవిత, స్రవంతి పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడి టీచర్లు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, మండల నాయకులు, గ్రామ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# తిరుమల లడ్డు కల్తీ అపచారంలో బిజెపికి భాగస్వామ్యం ఉన్నట్టేనా..!

**కరీంనగర్ సెప్టెంబర్ 23 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**



తిరుమల తిరుపతిలో లడ్డు కల్తీ జరగడం అత్యంత దురదృష్టకర మని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. సోమవారం వెలిచాల రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ ఈ ఘటనకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం ప్రజలకు స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. అత్యంత పవిత్రమైన తిరుమల తిరుపతి దేవస్థానంలో లడ్డు కల్తీ వ్యవహారం జరగడం దుర్మార్గమైన చర్యగా దుయ్యబట్టారు. గతంలో టిటిడి పాలకమండలి సభ్యులుగా 24 మందిని, ప్రత్యేక ఆహ్వానితులుగా 52 మందిని, నలుగురిని ఎక్స్ ఆఫీసియో మెంబర్లుగా నియమించారని చెప్పారు. ఇందులో ఎక్కువ శాతం కేంద్ర మంత్రులు, బిజెపి ముఖ్య మంత్రులు, బిజెపి నేతలు సిఫార్సు చేసిన వారిని నియమించారని ఆరోపించారు. పర్యవేక్షించాల్సిన బాధ్యత టిటిడి బోర్డు మెంబర్లకు ప్రధానంగా ఉంటుందని పేర్కొన్నారు. కనీసం దానిపై దృష్టి పెట్టకపోవడం అత్యంత దురదృష్టకరమని చెప్పారు. లడ్డు కల్తీ సంబంధించిన అపచారానికి బిజెపి పెద్దలు, కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహిస్తుందా.. అని ప్రశ్నించారు. లడ్డూల తయారీలో నాణ్యత ప్రమాణంలో పాటు చాలా జాగ్రత్తగా వ్యవహరించాల్సింది ఉంటుందని పేర్కొన్నారు. ఆ సోయి అప్పటి అప్పటి వైఎస్ఆర్సీపీ ప్రభుత్వం, బిజెపి పెద్దలకు లేకపోవడం వల్లే ఇలాంటి వ్యవహారం బయటకు వచ్చిందని తెలిపారు. మహా ప్రసాదంగా భావించే తిరుమల లడ్డూనూ చివరకు కల్తీ చేయడం నీచమైన చర్య అని మండిపడ్డారు. దేశంలోని ప్రముఖ ఆలయాల్లో ప్రముఖ ఆలయాల్లో లడ్డూలు, ప్రసాదం తయారీలో నాణ్యత ప్రమాణాలు కచ్చితంగా పాటించేలా కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వాలని సూచించారు. ఘటన జరిగిన తర్వాత బాధపడడం కాకుండా, ఘటనలు జరగకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రజల మనోభావాలకు సంబంధించిన సున్నితమైన అంశాల్లో చాలా జాగ్రత్తగా వ్యవహరించాలని వెలిచాల రాజేందర్ రావు సూచించారు. తిరుమలలో లడ్డు కల్తీ లాంటి ఘటనలు ఇకముందు రాబోయే రోజుల్లో జరగకుండా కేంద్ర ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు.

# పోరాటాల ద్వారానే హక్కుల సాధన...

## ఏఐటియుసికొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 23( మన వార్తా ప్రతినిధి)**

సింగరేణిలో కాంట్రాక్టు కార్మికులు సమస్యలు పరిష్కారానికి, హక్కులు సాధించుకోవడానికి పోరాటాల ద్వారానే సాధ్యమవుతుందని, గతంలో బ్యాంకు వేతనాలు కానీ, సీఎం పిఎఫ్ అమలు ,కనీస వేతనాలు, చట్టబద్ధ బోనస్, నేడు లాభాల్లో వాటా అలానే సాధ్యమైందని సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య, ఉపాధ్యక్షులు కిష్టాఫర్ లు అన్నారు. సోమవారం నాడు కొత్తగూడెం కార్పొరేట్ లో సింగరేణి ప్రైవేటు సెక్యూరిటీ గార్డ్స్ మరియు మెయిన్ హాస్పిటల్ కాంట్రాక్టు వర్కర్స్ జనరల్ బాడీ సమావేశాలను నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత అనేక సంవత్సరాలుగా సింగరేణిలో చేసిన పోరాటాల ఫలితంగా దశలవారీగా అనేక హక్కులను సాధించుకోవడం జరిగిందని, నేడు గుర్తింపు సంఘం-ఏఐటీయూసీ కృషితో పర్మనెంట్ కార్మికులతో పాటుగా కాంట్రాక్టు కార్మికులకు లాభాల్లో వాటా క్రింద ఒక్కొక్కరికి5000/-రూపాయలు చొప్పున దసరా పండగ సందర్భంగా చెల్లించనున్నట్లు తెలిపారు. ఇది కాంట్రాక్ట్ కార్మికుల విజయకేతనం అని అన్నారు. భవిష్యత్తులో వేతనాలు పెంచుకోవడానికి, కుటుంబ సభ్యులందరికీ ఉచిత వైద్యం, చేస్తున్న పని ఆధారంగా కేటగిరి ఆధారంగా వేతనాలు పొందడానికి తదితర సమస్యల సాధనకై భవిష్యత్తు ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో యూనియన్ నాయకులుజాకీర్, కమలాకర్, భాస్కర్, రమేష్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# చిలక రెడ్డి మృతికి నివాళులర్పించిన సిపిఎం రాష్ట్ర నాయకులుకాసాని ఐలయ్య బత్తుల వీరయ్య



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 23( మన వార్తా ప్రతినిధి )**

సుజాతనగర్ మండలం వేపల గడ్డ తెలుగుదేశం సీనియర్ నాయకులునిస్వార్థంగా అంకితభావంతో కులమత భేదాలు లేకుండా కచ్చితంగా అందరి నోటా ఆప్యాయంగా పలకరించుకునేపిలిపించుకునే గొప్ప వ్యక్తి వేపల గడ్డలో లేకపోవడం ఆ గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నవిమంచితనానికి మారుపేరు అందరినీ, కలుపుకుపోయే మనస్తత్వం ఉన్న వ్యక్తి ఎన్నో ఉద్యమాల పోరాటం చేసి వేపల గడ్డకి ఒక సుస్థిరమైన స్థానాన్ని సంపాదించి పెట్టిన వ్యక్తులలో చిలక రెడ్డి ఒకరువేపలగడ్డ గ్రామంలో గత 20సంవత్సరాల. క్రితంత్రాగునీరుకు అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్న తరుణంలో అధికారులతో పోరాటం చేసి తన గొంతును వినిపించి ఆ గ్రామానికి వాటర్ ట్యాంకు తెచ్చిన ఘనత చిలక రెడ్డి కి ఉంటుంది. వేపల గడ్డ రామాలయం నుంచి సుజాతనగర్ గ్రామపంచాయతీ లింకు రోడ్డు ఏర్పాటు చేసేందుకు తాను ప్రత్యేకమైన ప్రాణాలికలు రచించి ఊరికి కాకా ఆ ప్రాంతాల్లో ఉన్న రైతులకు కూడా ఎంతో మేలు చేసినటువంటి సహృదయం ఉన్న గొప్ప మనిషి ఎన్నో పోరాటాలు చేసి పేదల పక్షాన నిలబడి ఈరోజుల్లో అందరూ మెడలో కండోలు మార్చే రోజుల్లో తాను నిజాయితీకి అద్దం పట్టిన రీతిగా మొదటినుంచి తెలుగుదేశం పార్టీని నమ్ముకుని చంద్రబాబు నాయుడు ఆలోచనను ఆచరణ గుణాత్మకంగా స్వీకరించిఅందరి నోట చిలక రెడ్డి( కేసరి మాలకొండ రెడ్డి ) అని పిలిపించుకున్న మంచి మనిషి ఆయన లేని లోటుతీర్చలేనిది చిలక రెడ్డి మృతదేహాన్ని సందర్శించిననివాళులర్పించిన సిపిఎం రాష్ట్ర నాయకులు కాసాని ఐలయ్య కొత్తగూడెం డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య సుజాతనగర్ మండలంబిఆర్ఎస్ మండల అధ్యక్షులు రెడ్డెం తురిసిరెడ్డి సిపిఎం మండల కార్యదర్శి వీర్ల రమేష్ బచ్చల శ్రీను జయరాం రెడ్డి కీసర వెంకటేశ్వరావు రెడ్డి శ్రీనివాస్ రెడ్డి గురజాల సీతయ్య పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# సర్వీసు నిబంధనలు రూపొందించి పదోన్నతుల కేలండర్ అమలు చేయిస్తాం



**మహమ్మదాబాద్. సెప్టెంబర్ 23. (మన వార్త ప్రతినిధి ):**

తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యాయులకు సర్వీసు నిబంధనలు రూపొందించడానికి నిపుణులచే కార్యశాల ఏర్పాటు చేయడం జరిగిందని సర్వీస్ రూల్స్ రూపొందించడంతో పాటు ప్రతి వేసవి సెలవులలో బదిలీలు, పదోన్నతుల కార్యక్రమాన్ని పూర్తి చేసి విద్యా సంవత్సరానికి ఆటంకం లేకుండా సజావుగా పాఠశాలలు నడవడానికి రేవంత్ రెడ్డి గారి ఆధ్వర్యంలోని ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఈరోజు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రామచందర్ రాథోడ్ ఆధ్వర్యంలో మహమ్మదాబాద్ మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో పీఆర్టీయూ తెలంగాణ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఈసందర్భంగా మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా రాష్ట్రంలోని విద్యావ్యవస్థను పట్టించుకోలేదని, కోట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో ప్రభుత్వ పాఠశాలలను నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన అనతి కాలంలోనే పాఠశాల విద్యావ్యవస్థ అభివృద్ధికి బదిలీలు, పదోన్నతులు, ఉచిత విద్యుత్, మౌలిక సదుపాయాల కల్పన వంటి చర్యలు చేపట్టి పాఠశాలలను ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నారని తెలిపారు. అనంతరం మహమ్మదాబాద్ మండల కార్యవర్గాన్ని జిల్లా అధ్యక్షుడు శ్యామ్ బాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి రమాకాంత్, వర్కింగ్ ప్రెసిడెంట్ నాగిరెడ్డి ఎన్నికలు నిర్వహించారు. మహమ్మదాబాద్ మండలం మరియు గండీడ్ మండల కార్యవర్గాలను ఎన్నుకున్నారు. మహమ్మదాబాద్ అధ్యక్షులుగా జయసూర్యనారాయణ, మండల ప్రధాన కార్యదర్శి గా అన్నపూర్ణ, మండల ఉపాధ్యక్షులుగా విశాల్ ఎన్నికయ్యారు. గండీడ్ మండల అధ్యక్షుడుగా జి. మహిపాల్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి డి. సంజీవరెడ్డి ఎన్నికయ్యారు. ఎన్నికైన మండల అధ్యక్ష కార్యదర్శులు జయసూర్య, అన్నపూర్ణ, మహిపాల్ రెడ్డి, సంజీవరెడ్డి మాట్లాడుతూ గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి స్ఫూర్తితో మండల ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు భూపతిసింగ్, రామచందర్ రాథోడ్, జిల్లా అధ్యక్షుడు శ్యామ్ బాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి రమాకాంత్, వర్కింగ్ ప్రెసిడెంట్ నాగిరెడ్డి, విశాల్, శ్రీనివాసులు, మండలంలోని ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## హరీష్ రావు సహకారంతో జహీరాబాద్ అభివృద్ధి చేశాం



**జహీరాబాద్, సెప్టెంబర్ 23 (మన వార్త ప్రతినిది టి అశోక్ కుమార్):** బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు సహకారంతో జహీరాబాద్ నియోజకవర్గం అభివృద్ధికి స్థానిక ఎమ్మెల్యే మాణిక్ రావు ఎంతో కృషి చేశారని జహీరాబాద్ మండల స్థాయి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ అన్నారు. 2022 సంవత్సరం కాలంలో రోడ్లు భవనాలు శాఖ ద్వారా 12 అభివృద్ధి పనులకు గాను 28 కోట్ల రూపాయలు మంజూరు చేయించారని తట్టు నారాయణ సోమవారం మీడియా సమావేశంలో తెలిపారు. ఆయా శాఖల అభివృద్ధి పనులకు అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో 56 కోట్ల పంచాయతీ నిధులతో పాటు, పలు టెండర్లు పూర్తి అయ్యాయని, ఆ నిధులను కాంగ్రెస్ పార్టీ మంజూరు చేసినట్లు చెప్పడం విడ్డూరంగా ఉందని అన్నారు. ప్రజల అభివృద్ధిపై కాంగ్రెస్ కు చిత్తశుద్ధి ఉంటే నిధులు తెచ్చి అభివృద్ధి చేయాలని సూచించారు. శేఖపూర్ ఉర్సు జాతర సందర్భంగా గుంతలు పడ్డ రోడ్డును బాగు చెయ్యాలని ఎమ్మెల్యే మాణిక్ రావు కాంట్రాక్టరు కు ముందే సూచించారని, పనులు జరిగే సమయంలో కాంగ్రెస్ నాయకులు ఫొటోలు దిగి, రోడ్డు పనులు తాము చేయిస్తున్నట్లు గొప్పలు చెప్పుకోవడం మానుకోవాలని హితవు పలికారు.

## కాంగ్రెస్ అసత్య ప్రచారాలు మానుకోవాలి



**జహీరాబాద్, సెప్టెంబర్ 23 ( మన వర్త ప్రతినిది టి అశోక్ కుమార్):** జహీరాబాద్ నియోజకవర్గం అభివృద్ధిపై కాంగ్రెస్ పార్టీ నాయకులు చేస్తున్న అసత్య ప్రచారాలు మానుకోవాలని, స్థానిక నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ నాయకులు హెచ్చరించారు. ఎమ్మెల్యే కె మాణిక్ రావు సూచనల మేరకు జహీరాబాద్ మండల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షులు తట్టు నారాయణ అధ్యక్షతన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో కోహీర్ మండల పార్టీ అధ్యక్షులు నర్సింలు, ఝరాసంగం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం లు పాల్గొని మాట్లాడారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం లో మాజి రాష్ట్ర మంత్రి తన్నీరు హరీష్ రావు, శాసన సభ్యులు కొనింటి మాణిక్ రావు, ఉమ్మడి మెదక్ జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్ ల ఆధ్వర్యంలో నియోజకవర్గం అభివృద్ధి చెందిన విషయం ప్రజలకు తెలుసని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం మంజూరు చేసిన పనులను, మేమే చేశామని కాంగ్రెస్ నాయకులు చెప్పడం సరికాదని, ఇలాంటి అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మరని, అటువంటి చర్యలను మానుకోవాలని అన్నారు. గతంలో ఆర్ అండ్ బి కి సంబంధించి ఎమ్మెల్యే 28 కోట్ల15 లక్షల రూపాయల నిధులను, పంచాయతీ రాజ్ శాఖకు సంబంధించిన 26 బిటి రోడ్డు పనులకు గాను 52 కోట్ల రూపాయల నిధులను 2022 వ సంవత్సరంలోనే మంజూరు చేయించారని తెలిపారు. కాంగ్రెస్ నాయకులకు నిజంగా నియోజవర్గ అభివృధి పై చిత్తశుద్ధి ఉంటే పాడైపోయిన రోడ్లను ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్ పనులను వెంటనే ప్రారంభించేలా చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇట్టి విషయమై జిల్లా మంత్రికి, కలెక్టర్ కు విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు. అసత్య ప్రచారాలు మానుకొని తమతో పాటు కలిసి వచ్చి, ప్రభుత్వం నుండి అధిక నిధులు తీసుకువచ్చి జహీరాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ మాచ్చెందర్, మాజి కేతకీ సంగమేశ్వర స్వామి ఆలయ చైర్మన్ నర్సింహ గౌడ్, జహీరాబాద్ మండల పార్టీ యూత్ అధ్యక్షులు గోవర్ధన్ రెడ్డి, జహీరాబాద్ మండల పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు హీరూ రాథోడ్, జహీరాబాద్ మండల పార్టీ బిసిసెల్ అధ్యక్షులు అమిత్ కుమార్, నాయకులు చిన్న రెడ్డి, రాజ్ శేఖర్, బస్వరాజ్, ప్రభుపటేల్ , ఝరాసంఘం అధ్యక్షులు ఎజాస్ బాబా, మాజి ఎంపీటీసీ రాములు, నాయకులు అనిల్, ప్రభాకర్, దత్త రెడ్డి, శంకర్, రాములు రాములు, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి..





**జమ్మికుంట, సెప్టెంబర్ 23( మన వార్త ప్రతినిధి):** స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరు స్వచ్ఛతలో భాగస్వాములు కావాలని మరియు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సోమవారం మహిళా సంఘా సభ్యులు, మునిసిపల్ అధికారులు మరియు వార్డు ప్రజలతో కలిసి పట్టణంలోని విజయసాయి హాస్పిటల్ ఏరియా లో రోడ్లను ఊడ్చి శుభ్రం చేశారు. ఈ సందర్భంగా మునిసిపల్ హెల్త్ అసిస్టెంట్ మహేష్ మాట్లాడుతూ తడి చెత్త, పొడి చెత్తను వేరు చేసి రోజు వారిగా ఇంటి ముందుకు వచ్చే మునిసిపల్ వాహనానికి అందించాలని సూచించారు.మీ ఇంటి ముందు ఉన్న రోడ్లపై కానీ, ఇంటి పరిసరాలలో చెత్త వేయకూడదని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ శ్రీకాంత్, మహిళా సంఘ సభ్యులు, వార్డు ప్రజలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## సైదాపూర్ మండలానికి పంచాయతీ రాజ్ గ్రాంట్ల కింద నిధుల విడుదల



**సైదాపూర్ సెప్టెంబర్ 23( మన వార్త ప్రతినిధి రాజ్ కుమార్ కొరిమి)**
హుస్నాబాద్ నియోజకవర్గంలో నీ సైదాపూర్ మండలానికి పంచాయతీ రాజ్ %వీ==% గ్రాంట్ల కింద ప్రభుత్వం నిధులు విడుదల చేసింది . సోమవారం రోజు మంత్రి సుడిగాలి పర్యటన సందర్భంగా సైదాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో పార్టీ నాయకులతో పొన్నం పాల్గొన్నారు . అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలో రోడ్డు లేని గ్రామం అంటూ ఉండకూడదని మంత్రి పొన్నం చెప్పారు. ఈ సందర్భంగా మండలంలో గ్రామాలకి విడుదలైన నిధుల గురించి ఆయన మాట్లాడారు. సైదాపూర్ మండలం ని జడ్పీ రోడ్ రాములపల్లి నుండి ఎల్లంపల్లి క్రాస్ రోడ్ వరకు 88 లక్షలు, ఘనపూర్ నుండి అక్నూర్ వరకు 23.07 లక్షలు, మరియు అమ్మనగుర్తి నుంచి వంగర క్రాస్ వరకు బీటి రోడ్డు 317లక్షలు , పేర్కపల్లి నుండి దుద్దెనపల్లి వెళ్లే దారిలో హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం కొరకు 347.45 లక్షలు, సైదాపూర్ నుండి ఘనపూర్ మీదుగా ఆకునూరు 7%ష్ట్ర% వార్డ్ వరకు కింద 57 లక్షలు, పెర్కపల్లి నుండి వెంకేపల్లి హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం కొరకు 3.47 లక్షలు. పంచాయతీ రాజ్ గ్రాంట్ల కింద నిధులు విడుదల చెసినట్లు మంత్రి తెలిపారు. ఇంత భారీ ఎత్తున ఒకేసారి పెద్ద మొత్తం లో రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు అవడం పట్ల మండల ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొంత సుధాకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మిట్టపల్లి కృష్ణయ్య కాంగ్రెస్ నాయకులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన వేములవాడ పట్టణ ముస్లిం మైనార్టీ...



**వేములవాడ, సెప్టెంబర్ 23 (మన వార్త ప్రతినిధి నందు రావు):** వేములవాడ పట్టణం లోని మహాలింగేశ్వర గార్డెన్ లో ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ సమక్షంలో చేరిన బిఆర్ఎస్ నాయకుడు, పట్టణ ముస్లిం మైనార్టీ అధ్యక్షుడు మహ్మమద్ అక్రమ్ తో పాటు సుమారు 200 మంది సభ్యులు కాంగ్రెస్ పార్టీలో చేరిక,కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించిన, వేములవాడ శాసనసభ్యుడు ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్,

## అభినందన పత్రాలు అందజేసిన కమీషనర్



**జహీరాబాద్, సెప్టెంబర్ 23 ( మన వార్త ప్రతినిది టి అశోక్ కుమార్):** స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జహీరాబాద్ పురపాలక సంఘం కమీషనర్ శ్రీనివాస్ రెడ్డి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అభినందన పత్రాలు అందజేశారు. స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో భాగంగా జహీరాబాద్ పురపాలక సంఘం పరిధిలోని వార్డు నెం 4 ఉన్న లైసీయం పాఠశాలలో విద్యార్థులచే వ్యాసరచన పోటీలు నిర్వహించారు. వ్యాస రచన పోటీతో పాటు, పోస్టర్ ప్రదర్శన పోటీలు నిర్వహించారు. పోటీలో ప్రతిభ కనపరిచిన విద్యార్థులను అభినందిస్తూ ధ్రువీకరణ పత్రాలు, మెమెంటో లు అందించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తో పాటు శానిటరీ ఇన్స్పెక్టర్ సంధ్యాకుమారి, వాతావరణ కాలుష్య పర్యవేక్షకులు రాజ్ కుమార్, పాఠశాల కరస్పాండెంట్, విద్యార్థులు పాల్గొన్నారు.

## కుషాయిగూడ హోల్ సేల్ కాంటాలకు శాశ్వత స్థలం కేటాయింపుకు చర్యలు



**– కలెక్టర్ తో మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి.**
**– జడ్పీ దృష్టికి తీసుకెళ్లిన పరమేశ్వర్ రెడ్డి, బొంతు శ్రీదేవి.**
**హైదరాబాద్ ఇన్చార్జి భాస్కర్ చారి, సెప్టెంబర్24, (మనవార్త).**
కాప్రా సర్కిల్ లోని కుషాయిగూడ హోల్ సేల్ కాంటాలకు మరియు ఇతర వ్యాపారులకు శాశ్వత పరిష్కారం లభించనుంది. మార్కెట్ పై మూడు దశాబ్దాలుగా ఆధారపడి జీవిస్తున్న హోల్ సేల్ వ్యాపారులకు నష్టం లేకుండా ప్రత్యామ్నాయం చూపేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది.ఏకంగా సిఎం రేవంత్ రెడ్డి రంగంలోకి దిగి ఇదే విషయమై జిల్లా కలెక్టర్ తో చర్చించడం జరిగింది. ప్రత్యామ్నాయంగా స్థలాన్ని కేటాయించాలని కూడా కలెక్టర్ కూ ఆదేశించారు. ఇదే విషయంలో కూరగాయల మార్కెట్ హోల్ సేల్ వ్యాపారులు ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి చర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవిని కలిసి గోడు వెళ్లబోసుకున్నారు. దీంతో పరమేశ్వర్ రెడ్డి, బొంతు శ్రీదేవి సమక్షంలో వ్యాపారులు ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కుమార్ పాటిల్ ను కలిశారు.కూరగాయల హోల్ సేల్ వ్యాపారులకు న్యాయం చేయాలని కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన జడ్పీ త్వరలోనే సమస్యను పరిష్కరించనున్నట్టుగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హోల్సేల్ కాంట సభ్యులు పుప్పాల వెంకన్న, శ్రీనివాస్, నరేష్ కుమార్, రమేష్, నందిమ్, హరిచరణ్, రాజు రాఘవేందర్ పాల్గొన్నారు.

## ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంగం గోదాం మరియు సీఎస్సి కామన్ సర్వీస్ సెంటర్ ..



**హసన్ పర్తి సెప్టెంబర్ 23(మనవార్తప్రతినిధి కోడెపాక(శ్రీకాంత్):**హసన్ పర్తి మండల పరిధిలోని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 2వ డివిజన్ వంగపహాడ్ గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (పాక్స్) నూతన భవనము మరియు గోదాం మరియు సీఎస్సీ కామన్ సర్వీస్ సెంటర్ ప్రారంభించిన గౌరవ వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ వరంగల్ డిక్లరేషన్ లో రాహుల్ గాంధీ గారు, గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం దేశంలో ఏ రాష్ట్రం చెయ్యని విధంగా మూడు దఫాలుగా రైతులకు సుమారు 39వేల మేర రుణమాఫీ చేసిన ఘనత మన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి గారికి దక్కుతుంది.ఎమ్మెల్యేలకు ఎల్లప్పుడూ అందుబాటు ఉంటూ వారి సమస్యల మీద సమయం కల్పిస్తూ వాటిని పరిష్కరిస్తున్న వ్యక్తి మన సీఎం గార ప్రజల కోసమే ప్రజల వద్దకు ప్రజాపాలన తీసుకువచ్చిన ఒక గొప్ప వ్యక్తి మన సీఎం రేవంత్ రెడ్డి ఈ కార్యక్రమంలో తెలంగాణ కో–ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ ఛైర్మన్ మార్నెనీ రవీందర్ రావు, పాక్స్ చైర్మన్ మెరుగు రాజేష్ గౌడ్, పాక్స్ డైరెక్టర్, రైతులు, అధికారులు మరియు డివిజన్ కార్పొరేటర్ లావుడ్య రవి నాయక్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు పింగిళ్లి వెంకట్ రెడ్డి, హసన్ పర్తి మండల అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తంగేళ్లపల్లి తిరుపతి, 2వ డివిజన్ అధ్యక్షుడు పొన్నాల రఘు, మాజీ ఫాక్స్ చైర్మన్ పొలం అనిల్ రెడ్డి, మాజీ గ్రంథాలయ డైరెక్టర్ సముద్రాల మధు, గ్రామ పార్టీ అధ్యక్షుడు నలుబోలు రవీందర్, మరియు రిజిస్టార్ జగన్ మోహన్ రావు, డిసివో నీరజ , ఏవో, మార్ఖెడ్ డిఈ, అగ్రికల్చర్ ఏడి, అధికారులు రైతులు మహిళా నాయకురాలు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## జీవో 25 ను రద్దు చేయాలి..




**–జీవో నెంబర్ 25 అశాస్త్రీయం...**
**జమ్మికుంట, సెప్టెంబర్ 23( మన వార్త ప్రతినిధి):** జీవో 25ను రద్దు చేస్తూ ప్రాథమిక పాఠశాలలను రక్షించాలని డిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆవాల నరహరి డిమాండ్ చేశారు. జీవో 25ను రద్దు చేయాలని డెమొక్రటిక్ టిచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జమ్మికుంట మండల విద్యా వనరుల కేంద్ర%శీ% ముందు ఉపాధ్యాయులు నిరసన తెలిపారు. ప్రాథమిక పాఠశాలలో తరగతికి ఒక ఉపాధ్యాయుడు వుండాలని నినాదాలు చేశారు.ఈ సందర్భంగా అధ్యక్షులు నరహరి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 25 ను తీసుకొొచ్చి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియ మొదలుపెట్టిందన్నారు. జీవో 25 ప్రకారం ఒకటి నుంచి పది మంది పిల్లలకు ఒక ఉపాధ్యాయుడు,11 నుంచి 60 మంది విద్యార్థులు ఉంటే ఇద్దరు ఉపాధ్యాయులు,61 నుండి 90 మంది విద్యార్థులు ఉంటే ముగ్గురు ఉపాధ్యాయులు, 91 నుంచి 120 మంది విద్యార్థులు ఉంటే నలుగురు ఉపాధ్యాయులు,121 నుండి 150 మంది విద్యార్థులు ఉంటే ఐదుగురు ఉపాధ్యాయులు పనిచేయాలని చెప్తుందని అన్నారు. ఈ జీవో ప్రకారం ప్రతి ప్రాథమిక పాఠశాలలో ఒక ఉపాధ్యాయుడు మాత్రమే ఉంటాడని అన్నారు. అంతేకాకుండా 60 మంది విద్యార్థులు ఉన్నా కూడా ఇద్దరు ఉపాధ్యాయులు 18 సబ్జెక్టులను ఎలా బోధిస్తారని ప్రశ్నించారు. కావున ఈ జీవో నెంబర్ 25 అశాస్త్రీయంగా ఉందన్నారు. కావున ప్రతి ప్రాథమిక పాఠశాలలో తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండాలని, పిఎస్ హెచ్ఎం ను కూడా ప్రతి ప్రాథమిక పాఠశాలకు కేటాయించాలని కోరారు. ఈ విధంగా ఉన్నప్పుడు మాత్రమే పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని తెలిపారు.విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందాలంటే జీవో 25 ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఆవాలా నరహరి, రాష్ట్ర ఎడిట్ కన్వీనర్ పీ ఈశ్వర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి ఏబుషి శ్రీనివాస్,జిల్లా ఆడిట్ కమిటీ మెంబర్ ఎస్. సంపత్, ఇల్లంతకుంట మండల అధ్యక్షులు సిహెచ్ వేణు , వీణవంక అధ్యక్షులు ఎం. శ్రీనివాస్, శంకర పట్నం అధ్యక్షులు రమేష్ , ప్రధాన కార్యదర్శి కనకం వెంకట స్వామి , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వి.రత్నం,చంద్రశేఖర్, రాజిరెడ్డి,బలరాం, రవి శ్రీనివాస్,స్వామి, కనకం పద్మ, వి రాజేందర్,ఎన్ సదానందం, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయం ఏర్పాటుకు వినతి పత్రం



**మహమ్మదాబాద్. సెప్టెంబర్ 23. (మన వార్త ప్రతినిధి ):** మహమ్మదాబాద్ మండలంలోని నంచర్ల గ్రామంలో గ్రంథాలయం ఏర్పాటు చేయాలని గ్రామ యువకులు పంచాయితీ కార్యదర్శికి సోమవారం వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంపిటేషన్ ఎగ్జామ్స్ కు ప్రిపేర్ అయ్యేందుకు యువకుల కోసం గ్రంథాలయం ఏర్పాటు చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో వెంకటేష్ సుదీర్ సాయి ప్రవీణ్ సందీప్ చారి కృష్ణ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు

# కల్వకుర్తి లో గల కొన్ని పల్లి మిల్లుల జీరో దందా...!

నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి పట్టణంలోని ఓ మిల్లులో జీరో పల్లి దందా వ్యాపారం జరుగుతుందని సమాచారం మేరకు న్యూస్ కవర్ చేయడానికి వెళ్లిన జర్నలిస్టులపై మిల్లు యజమానులు దురుసు ప్రవర్తన. గత కొన్ని రోజుల నుండి కల్వకుర్తిలో గల కొన్ని మిల్లులలో ఇతర రాష్ట్రాల నుండి పల్లి రవాణా అవుతూ కల్వకుర్తికి రావడం జరుగుతుంది. ఇదే అలుసుగా తీసుకొని గత కొన్ని సంవత్సరాల నుండి కల్వకుర్తి లో గల కొన్ని పల్లి మిల్లుల యజమానులు కొందరి అధికారులతో కుమ్మక్కై చడి చప్పుడు కాకుండా ఎలాంటి బిల్లులు ప్రభుత్వానికి కట్టకుండా కోట్లల్లో ప్రభుత్వ సొమ్మును దోచుకుంటున్నారు. కల్వకుర్తిలో కొన్ని మిల్లులో చూసిన అధికారికంగా పల్లి క్రయవిక్రయాలు నిర్వహిస్తున్నారు కానీ. ఓ మిల్లు మాత్రం దీనికి విభిన్నంగా ప్రభుత్వాన్ని కి గండి కొడుతున్నారు.అసలు ఇన్ని జిల్లాలు రాష్ట్రాలు అక్రమంగా లారీలల్లో డీసీఎంలలో పల్లి రవాణా జరుగుతున్న చెక్ పోస్టులు ఉన్నా కూడా తనిఖీలు మాత్రం శూన్యం.దీని వెనకాల ఆంతర్యం ఏమిటో మరి వారికే వదిలేయాలి తరచుగా జరుగుతున్న ఎందుకు మౌనంగా ఉన్నారు.ఏది ఏమైనాప్పటికీ నిజాలను నిర్భయంగా వెలికి తీసే క్రమంలో జర్నలిస్టులపై అనేక ఆరోపణలు చేస్తున్నారు.చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేస్తూ అక్రమాలకు మద్దతు పలుకుతున్న ఇలాంటి వారిపై చర్య తీసుకుంటారా లేదా చూడవలసి ఉంది.వ్యాపారం చేస్తున్న పల్లి యజమానిపై ప్రత్యేక అధికారులను ఏర్పాటు చేసి మిల్లులో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు ఆధారంగానే నిజానిజాలు తెలుసుకొని ఏ ఏ ప్రదేశం నుంచి ఏ ఏ రాష్ట్రం నుంచి లోడు రావడం జరుగుతుంది.అనే విషయాలు క్లుప్తంగా సీసీ కెమెరాలు చెక్ చేసి మిల్లు యజమాని పైన మిల్లుపైన చట్టపరమైన చర్యలు తీసుకొని ఇలాంటి అక్రమాలకు పాల్పడుతున్న అక్రమ వ్యాపారం చేస్తూ ప్రభుత్వానికి గండి కొడుతున్న జీరో బిల్ దందా చేస్తున్న మిల్లును సీజ్ చేయవలసిందిగా అధికారులను రైతన్నలు.కల్వకుర్తి నియోజకవర్గం ప్రజలు కోరుతున్నారు.

# విద్యార్థులను అభినందించిన కమీషనర్

**జహీరాబాద్, సెప్టెంబర్ 23 ( మన వార్త ప్రతినిది టి అశోక్ కుమార్):** స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జహీరాబాద్ పురపాలక సంఘం కమీషనర్ శ్రీనివాస్ రెడ్డి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అభినందన పత్రాలు అందజేశారు. స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో భాగంగా జహీరాబాద్ పురపాలక సంఘం పరిధిలోని వార్డు నెం 4 ఉన్న లైసీయం పాఠశాలలో విద్యార్థులచే వ్యాసరచన పోటీలు నిర్వహించారు. వ్యాస రచన పోటీతో పాటు, పోస్టర్ ప్రదర్శన పోటీలు నిర్వహించారు. పోటీలో ప్రతిభ కనపరిచిన విద్యార్థులను అభినందిస్తూ ధ్రువీకరణ పత్రాలు, మెమెంటో లు అందించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తో పాటు శానిటరీ ఇన్స్పెక్టర్ సంధ్యాకుమారి, వాతావరణ కాలుష్య పర్యవేక్షకులు రాజ్ కుమార్, పాఠశాల కరస్పాండెంట్, విద్యార్థులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి..




**హసన్ పర్తి సెప్టెంబర్ 23(మన వార్త ప్రతినిధి కోడెపాక(శ్రీకాంత్):** సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హసన్ పర్తి మెడికల్ ఆఫీసర్ మానస అన్నారు.సోమవారం హసన్ పర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సబ్ సెంటర్ భీమారంలో మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరిగింది. ఇందులో 206 మందికి వైద్య పరీక్షలు చేయడం జరిగింది. 21 మందికి డెంగ్యూ, మలేరియా పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఇందులో అందరికి ఎలాంటి వ్యాధి నిర్ధారణ కాలేదని వైద్యాధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో 55వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రజిత,మాజీ కార్పొరేటర్ వెంకటేశ్వర్లు,మెడికల్ ఆఫీసర్ మానస, హెల్త్ సూపర్వైజర్స్ లచ్చులు రుతమ్మ, హెల్త్ అసిస్టెంట్స్ సంతోష్, మోసిన్, నాగయ్య, ఆశాలు రమ, గ్రేస్ మనీ, ఏఎన్ఎం లు స్వరూపారాణి, ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి వినతులను వెంటనే పరిష్కరించాలి



**-హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**

**హనుమకొండ సెప్టెంబర్ 23(మనవార్తప్రతినిధి కోడెపాక(శ్రీకాంత్):** ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు వివిధ సమస్యలపై అందించిన వినతులను వెంటనే పరిష్కరించే విధంగా సంబంధిత శాఖల అధికారులు చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు.సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో ప్రజావాణి కార్యక్రమాన్ని వివిధ శాఖల ఉన్నతాధికారులతో నిర్వహించారు.ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు వివిధ సమస్యలపై వినతి పత్రాలను జిల్లా కలెక్టర్ కు అందజేశారు.ప్రజల నుండి వినతి పత్రాలను స్వీకరించిన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ఆయా శాఖల ఉన్నతాధికారులు ప్రజావాణిలో వచ్చిన వినతులను వెంటనే పరిష్కరించే విధంగా కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి 139 వినతులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో డీఆర్వో వై. వి. గణేష్, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు వెంకటేష్, డాక్టర్ కె. నారాయణ, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# విజయ డెయిరీ పాల బిల్లులు వెంటనే చెల్లించాలి



**గజ్వేల్ సెప్టెంబర్ 23(మన వార్త ప్రతినిధి జీ మురళి)** విజయ డెయిరీ పాల బిల్లులు ప్రభుత్వం వెంటనే చెల్లించాలి అని తాజా మాజీ సర్పంచ్ యాదవరెడ్డి అన్నారు సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండలం పీర్లపల్లి గ్రామ విజయ పాల డెయిరీ చైర్మన్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ యాదవరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థ విజయ పాల డెయిరీ రైతులకు సకాలంలో పాల బిల్లులు చెల్లించి పాడి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వం విజయ పాల డెయిరీ మీద సవతి తల్లి ప్రేమ చూపిస్తూ, ప్రైవేట్ పాల డెయిరీ వారికి మద్దతు ఇవ్వడం మానుకోవాలని. పాడి రైతులు కన్న తల్లి గా భావించే విజయ పాల డెయిరీ గతంలో అన్ని ప్రభుత్వాలు బాసటగా నిలిచాయి కానీ కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా అయిన తర్వాత విజయ పాల డెయిరీ అభివృద్ధికి కృషి చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు, ప్రవేట్ పాల డెయిరీ వద్దు ప్రభుత్వ పాల డెయిరీ ముద్దు అని. ప్రభుత్వ సంస్థ విజయ పాల డెయిరీ పునర్ వైభవం దిశగా అడుగులు వేయాలని కోరారు,

# మెగాస్టార్ చిరంజీవి స్వయంకృషికి అరుదైన గౌరవం




**- గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డుల్లో మెగాస్టార్ చిరంజీవి పేరు.**

**హైదరాబాద్ ఇన్చార్జి భాస్కర్ చారి, సెప్టెంబర్24, (మనవార్త)**

మెగాస్టార్ చిరంజీవి స్వయం కృషితో ఉన్నత శిఖరాలను చేరి ఎంతో మందికి స్ఫూర్తిగా నిలి చారు. తాజాగా మెగాస్టార్‌కి మరో గౌరవం దక్కింది. గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డుల్లో చిరంజీవి పేరు నమోదైంది. ఈ విషయాన్ని తెలియ జేస్తూ హైదరాబాద్‌లోని ఓ హొటల్‌లో ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఇందుకు సంబంధించిన సర్టిఫికెట్‌ను బాలీవుడ్ స్టార్ హీరో, మిస్టర్ పర్‌ఫెక్ట్ అమీర్ ఖాన్ చేతుల మీదుగా చిరంజీవి అందుకున్నారు.డాన్స్‌కి కేరాఫ్ అడ్రస్‌గా నిలిచారు చిరంజీవి. ఆరు పదుల వయసులో కూడా అదే ఎనర్జీ, గ్రేస్‌తో డ్యాన్స్ చేస్తున్నారు. ఈ క్రమంలో 143 మూవీల్లో 537 పాటల్లో24000 స్టెప్పులు వేసినందుకు గానూ మెగాస్టార్ గిన్నిస్ బుక్‌లోకి ఎక్కారు. చిరంజీవి పేరు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో ఎక్కడంలో మెగా అభిమానుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి.

# కావాలనే కాళేశ్వరం పై కాంగ్రెసు దుష్ప్రచారం..



**-అధికారంలోకి వచ్చి ఏడు నేలలు అవుతున్నా ప్రాజెక్ట్ కు తట్టేడు సిమెంట్ వేయలన్న సోయిలేదు..**

**-బోయినపల్లి వినోద్ కుమార్.**

**జమ్మికుంట, సెప్టెంబర్ 23( మన వార్త ప్రతినిధి):**

కాంగ్రెసు పార్టీ అధికారంలోకి వచ్చి ఏడు నేలలు అవుతున్నా ప్రాజెక్ట్ కు తట్టేడు సిమెంట్ వేయలన్న సోయికూడా లేదనిప్రణాళిక సంఘం మాజీ చైర్మన్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు.జమ్మికుంట పట్టణంలోని మున్సిపల్ చైర్మన్ రాజేశ్వరరావు నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు తో కలిసి ప్రణాళిక సంఘం మాజీ చైర్మన్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ మీడియాతో మాట్లాడారు.హుజురాబాద్ రైతుల పక్షాన రైతు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు.ఏకకాలంలో రుణమాఫీ చేస్తానని చెప్పి రైతులను మోసం చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దీనికి భాద్యుడని ఆగ్రహం వ్యక్తం చేశారు.బ్యాంకర్ల సమావేశంలో రుణమాఫీకి 40 వేల కోట్లు అవసరం అని చెప్పి,31 కోట్లు అని మరోసారి చెప్పి,బడ్జెట్ లో 21 కోట్లు కేటాయించి,రుణమాఫీ చేసింది 17 వేల కోట్లు అని చెప్పారు.కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ పై శ్వేత పత్రం రిలేజ్ చేయాలి.రైతు వేధికల వద్ద రైతులు రుణమాఫీ కోసం బారులు తీరుతున్నారు అని అన్నారు.ఇంకో పదిహేను రోజులలో పంట చేతికి వస్తుంది,రైతులకు రైతు భరోసా నిధులు ఇంతవరకు ఇవ్వాలేదని అన్నారు.ఎప్పుడు ఇస్తారో తెలీదు,రాబోయే కాలంలో ఈ రెండు చేయకపోతే గ్రామాల్లో తిరగనియ్యమని హెచ్చరించారు.దళిత బంధు భారతదేశంలో ఎక్కడ లేని విధంగా ఇచ్చారు.5 వేల కుటుంబాలకు దళిత బంధు చెందాల్సి ఉంధి.రాని కుటుంబాల అందరితో కలెక్టరేట్ ముట్టడి చేస్తామని హెచ్చరించారు.అకౌంట్ లో వేసిన డబ్బులు రిలీజ్ చేయడానికి ఏం అవుతుంది.దళిత బంధు ఇవ్వకపోతే హుజురాబాద్ లో కాంగ్రెస్ నాయకులను తిరగనివ్వమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజేశ్వరరావు, సొసైటీ చైర్మన్ సంపత్, అర్బన్ అధ్యక్షుడు రాజ్ కుమార్,పలువురు కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి..



**-టిడబ్ల్యూజేఎఫ్ డిమాండ్**

**-జిల్లా అడిషనల్ కలెక్టర్ కు వినతి.**

**కరీంనగర్,సెప్టెంబర్23( మన వార్త ప్రతినిధి):** కరీంనగర్ జిల్లాలో పనిచేస్తున్న అర్హులైన జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు వెంటనే ఇవ్వాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కే తిరుపతి, కే బాపూరావు లు డిమాండ్ చేశారు. సోమవారం టిడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ కరీంనగర్ జిల్లా అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జిల్లాలో గత కొన్ని సంవత్సరాలుగా వివిధ పత్రికల్లో, చానలల్లో రిపోర్టర్లుగా ఉంటూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తున్నారన్నారు. అందులో చాలామంది పేదరికంతో ఉన్న కుటుంబాలే ఎక్కువగా ఉన్నాయని, కనీసం సొంత ఇల్లు లేక కిరాయి ఇళ్లలో ఉంటూ ఆర్థిక ఇబ్బందులతో జర్నలిస్టులు సతమతమవుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. సొంత ఇల్లు లేని జర్నలిస్టులకు అద్దె చెల్లించడం భారంగా మారిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే జర్నలిస్టుల సమస్యలు పరిష్కరిస్తామని, నివేసిన స్థలాలు అందిస్తామని హామీ ఇచ్చిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు జిల్లాలో అర్హులైన జర్నలిస్టులను గుర్తించి వెంటనే నివేశణ స్థలాలు కేటాయించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకట్ రాజు, చెట్ల శంకర్, రమణ, లావణ్య, దొడ్డ రాజేంద్రప్రసాద్, ఖాజాఖాన్, లక్కం సురేష్ రమేష్ విజయ్ కుమార్, సుదర్శన్ రెడ్డి, రవీందర్, నీల రాజు, కొమ్ము గణేష్, తిరుపతి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలు శిక్ష, జరిమానా తప్పదు



**వేములవాడ సెప్టెంబర్ 23 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**

వేములవాడ పట్టణ పరిధిలో పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించగా 73 మంది మందు బాబులు పట్టుబడగా వారిని పోలీసులు శనివారం కోర్టులో ప్రవేశపెట్టగా గౌరవ జడ్జి జ్యోతిర్మయి క్రింది విధంగా జరిమానాలు విధించడం జరిగిందని వేములవాడ ట్రాఫిక్ ఆర్.ఎస్.ఐ రాజు ఒక ప్రకటనలో తెలిపారు.ఇద్దరికి ఒక్కక్కరికి రూ. 3500/- జరిమానా 20 మందికి ఒక్కక్కరికి 2500/- రూపాయల జరిమానా 51 మందికి ఒక్కరికి 1500-/జరిమానా వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ లో డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన మందు బాబులకు ట్రాఫిక్ ఆర్.ఎస్.ఐ రాజు ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ నిర్వహించి వారితో ఇంకెప్పుడు మద్యం సేవించి వాహనాలు నడపమని ప్రతిజ్ఞ చేపించారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ ఆర్.ఎస్.ఐ రాజు మాట్లాడుతూ.జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ప్రతి రోజు పట్టణ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లు, వాహన తనిఖీలు నిర్వహించాడం జరిగుతుందని, డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తూ పట్టుబడిన వ్యక్తుల పై కఠిన చర్యలు తీసుకోవడం జరిగుతుందని , తాగి వాహనాలు నడిపి పట్టుబడిన వారికి వారి తల్లితండ్రుల, లేదా కుటుంబ పెద్దల సమక్షంలో కౌన్సెల్లింగ్ ఇవ్వడం జరిగుతుందని అన్నారు.మద్యం సేవించి వాహనాలు నడిపి పట్టుబడితే భవిష్యత్తులో వచ్చే ఉద్యోగ అవకాశాలు కానీ, ఉపాధి అవకాశలకు పోలీస్ వెరైఫికేషన్ సమయంలో ఇబ్బందులు కలుగుతాయి అని అన్నారు.ట్రాఫిక్ నియమ నిబంధనలను ఉల్లంఘిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వివరించారు.

## గార్డెన్ మధ్యలో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వ విప్




**వేములవాడ సెప్టెంబర్ 23 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**
వేములవాడ పట్టణంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థాన సమీపంలో గల భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహా సుందరీకరణలో భాగంగా అంబేద్కర్ విగ్రహాన్ని గార్డెన్ మధ్యలో ఏర్పాటు చేయాలని వేములవాడ డివిజన్ స్థాయి అంబేద్కర్ అభిమానులు, ప్రజా సంఘాలు వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ను కలిసి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 30 సంవత్సరాల తర్వాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని అభివృద్ధి చేస్తున్నందుకు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ అభివృద్ధిలో భాగంగా అంబేద్కర్ విగ్రహం చుట్టూ గార్డెన్ ఏర్పాటు చేయాలని కోరుకున్నారు. అంబేద్కర్ అభిమానుల వినతి పత్రానికి సానుకూలంగా స్పందించిన వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కు డివిజన్ స్థాయి అంబేద్కర్ అభిమాన ప్రజా సంఘాల నాయకులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. డివిజన్ సంఘం ఆధ్వర్యంలో ఇచ్చిన వినతి పత్రానికి సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రపంచ మేధావి డాక్టర్ అంబేద్కర్ ప్రతిష్టను దృష్టిలో ఉంచుకొని అభివృద్ధి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం డివిజన్ అధ్యక్షులు దుమ్మ అంజయ్య, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు గుండ తామస్, బహుజన సేన జిల్లా అధ్యక్షుడు జింక శ్రీధర్, నూకలమర్రి మాజీ ఎంపిటిసి బొడ్డు రాములు, పెంట కృష్ణ, గుడిసె మనోజ్ కుమార్, అక్కినపల్లి కరుణాకర్, బత్తుల కమలాకర్, తాళ్లపల్లి నాగరాజు, నేదురి నర్సయ్య, గసికంటి ప్రభాకర్, సామల్ల ప్రతాప్, నీరేటి ప్రసాద్, లక్కే సాగర్, నేదురి శ్రీకాంత్, మల్లారం హరీష్, లక్కే దినాకర్ తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ విస్టం ఆధ్వర్యంలో విద్యార్థులకు టై, బెల్టులు అందజేత



**గజ్వేల్ సెప్టెంబర్ 23(మన వార్త ప్రతినిధి జీ మురళి)**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం జాలిగామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సోమవారం లయన్స్ క్లబ్ ఆఫ్ గజ్వేల్ విస్డం ఆధ్వర్యంలో దాదాపు 80 మంది విద్యార్థులకు టై మరియు బెల్టులను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో జోన్ చైర్ పర్సన్ లయన్ శ్రీనివాస్ గౌడ్ మరియు ప్రెసిడెంట్ లయన్ జే.సుధాకర్ మరియు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ మరియు ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయులు బసవరాజు మరియు లయన్ సభ్యులు లయన్ నాగరాజు, లయన్ బి నర్సింహారెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు శ్రీమతి భ్రమరాంబ, శ్రీమతి జగదాంబ, శ్రీమతి ఉమామహేశ్వరి, సంతోష్ రెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ పాఠశాలలోని పేద విద్యార్థులకు టై మరియు బెల్టులు అందించడం మంచి సేవా కార్యక్రమాన్ని లయన్స్ క్లబ్ సభ్యులను అభినందించడం జరిగింది అదేవిధంగా ఇలాంటి మంచి సేవా కార్యక్రమాలను విస్తృతం చేయాలని ఆకాంక్షించారు.

## సమ్మి రెడ్డి కుటుంబాన్ని మంత్రి శ్రీధర్ బాబు పరామర్శ..



**జమ్మికుంట, సెప్టెంబర్ 23( మన వార్త ప్రతినిధి):**
జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా విశేష సేవలు అందించి గ్రామీణ ప్రజల్లో సైతం మంచి అవగాహన పెంపొందించుకున్న వ్యక్తి సమ్మిరెడ్డి అని, సమ్మి రెడ్డి మరణ వార్త దిగ్భ్రాంతికి గురి చేసిందని ఐటి, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు.సోమవారం నాడు స్థానిక హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ తో జమ్మికుంట పట్టణంలోగల ఎంపీఆర్ గార్డెన్ లో దశ దిన కర్మకు హాజరై వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి,ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ పాల్గొన్నారు.అనంతరం వారు మాట్లాడుతూ సిద్ధాంత పరంగా కాంగ్రెస్ నమ్ముకున్న వ్యక్తి సమ్మిరెడ్డి అని,మాజీ మంత్రి ఎమ్మెస్సార్ శిష్యుడిగా కాంగ్రెస్ లో కొనసాగాడని,ఇలా అకస్మాత్తుగా మరణించడం బాధాకరమని అని భౌతికంగా దూరమైనా ఆయన ఆశయాలను కొనసాగిస్తామని తెలిపారు.సమ్మిరెడ్డి అనుభవాలను పార్టీ వినియోగించుకునే లోపే ఆయన మరణవార్త దిగ్భ్రాంతికి గురి చేసిందని అన్నారు.అనంతరం మారుతినగర్లోని గట్టయ్య నివాసానికి వెళ్లారు.ఈ కార్యక్రమములో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యా దదాతి వినయం కార్యక్రమం



**గంభీరావుపేట సెప్టెంబర్ 23 మన వార్త ప్రతినిధి**
గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈరోజు అనగా 23-09-2024 న కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.ప్రభాకర్ గారి అధ్యక్షతన,జాతీయ సేవా పథకం ప్రోగ్రాం ఆఫీసర్ పాక ధర్మపురి గారి ఆధ్వర్యంలో, "విద్యా దదాతి వినయం" కార్యక్రమం ను ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా,ప్రధాన వక్తగా విచ్చేసిన కరీంనగర్ సన్ షైన్ ప్రముఖ సర్జర్ డాక్టర్. టి.సురేష్ కుమార్. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ, జీవితంలో స్థిరపడాలి అంటే విద్యతోపాటు వినయం ను అలవర్చుకోవాలని, ఒక ప్రత్యేకమైన వ్యక్తిగా గుర్తింపు పొందడానికి అవసరమైన నైపుణ్యాలు ఉండాలని వివరించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వైస్ ప్రిన్సిపాల్ గారు మాట్లాడుతూ జీవితంలో ఒక లక్ష్యాన్ని చేరుకోవడం కోసం డాక్టర్ సురేష్ కుమార్ గారు నైపుణ్యాలను సమాజంలో మహోన్నతమైన వ్యక్తిగా ఎదగడానికి డాక్టర్ గారు చెప్పినటువంటి సూచనలు పాటించి మీ జీవిత లక్ష్యాలను నెరవేర్చుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వై. ఆంజనేయులు, డాక్టర్. శ్రవణ్ కుమార్, డాక్టర్. ఆదివిష్ణు, వి. వాణి, డాక్టర్.కేవీ. బిక్షమయ్య, శ్రీనివాస్ మనోహర్, సుచరణ్ కృష్ణ ప్రసాద్, తదితర అధ్యాపకులు మరియు అధ్యాపకేతర, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎన్నికల సందర్భంగా ఇచ్చిన మాట నిలబెట్టుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్...



**సైదాపూర్ సెప్టెంబర్ 23 (మన వార్త ప్రతినిధి రాజ్ కుమార్ కొరిమి)**
సైదాపూర్ మండలం పెరకపల్లి గ్రామపంచాయతీ కి ఎన్నికలలో ఇచ్చిన హామీలో భాగంగా పెరిక పల్లి నుండి బొమ్మనపల్లి మార్గంలో గల చిలకల వాగు బ్రిడ్జి నిర్మాణం చేస్తానని పొన్నం ప్రభాకర్ చెప్పారు.. ఇచ్చిన మాట ప్రకారం 9 నెలల్లోనే మంత్రి స్థానంలో హామీని నెరవేర్చిన ఘనత హుస్నాబాద్ ఎమ్మెల్యే రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ది అని కాంగ్రెస్ నాయకులు ముత్యాల మల్లేష్ వర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా పొన్నం ప్రభాకర్ ప్రతి గ్రామానికి రోడ్లు, బ్రిడ్జిలు నిర్మిస్తానని హామీ ఇచ్చారు అందులో భాగంగానే గెలిచిన 9 నెలలకే తన హామీని నిలబెట్టుకున్నారని ఆయన అన్నారు. మండలానికి ఎంత పెద్ద నిధులను కేటాయించిన మంత్రికి మల్లేష్ కృతజ్ఞతలు తెలియజేశారు . ఈ సందర్భంగా మంగళవారం రోజు ఉదయం 9 గంటలకు మంత్రి పొన్నం ప్రభాకర్ చిత్రపటానికి పాలాభిషేకం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించబడుతుందని ఆయన చెప్పారు. కావున గ్రామంలోని నాయకులు కార్యకర్తలు ప్రజలు అందరూ పాల్గొనాలని అన్నారు.

# ప్రజల ఆకాంక్ష మేరకే ఎల్కతుర్తి అభివృద్ధికి కృషి



**– రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**

**హన్మకొండ సెప్టెంబర్ 23(మనవార్తప్రతినిధి కోడెపాక శ్రీకాంత్):** పలు జిల్లాలను కలుపుతూ ముఖ ద్వారం గా ఉన్న ఎల్కతుర్తిని ఇక్కడి ప్రాంత ప్రజల ఆకాంక్షల మేరకే జంక్షన్ నిర్మాణంతో పాటు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు, సుందరీ కరణ, అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.సోమవారం హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో సిద్దిపేట, కరీంనగర్, వరంగల్ జిల్లాలను కలిపే ప్రధాన రహదారి పక్కనే ఉన్న ప్రాంతాన్ని జంక్షన్ నిర్మాణంతో పాటు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు తదితర ప్రతిపాదిత ప్రాంతాలను కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, ఇతర అధికారులతో కలిసి మంత్రి పరిశీలించారు.ప్రతిపాదిత జంక్షన్ నిర్మాణ స్థలంతో పాటు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేసే ప్రాంతం, ఆర్టీసీ బస్టాండ్ ప్రాంతాన్ని మంత్రి, ఉన్నతాధికారులు పరిశీలించారు.ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ హనుమకొండ జిల్లా ముఖద్వారంగా ఎల్కతుర్తి మండల కేంద్రం ఉందన్నారు. ఇక్కడి ప్రజల ఆకాంక్షల మేరకు అభివృద్ధికి చర్యలు చేపట్టే విధంగా జిల్లా కలెక్టర్ తో పాటు ఇతర శాఖల అధికారులతో కలిసి ప్రతిపాదిత స్థలాలను పరిశీలించినట్లు తెలిపారు. స్థానిక బస్టాండ్ సెంటర్ తో పాటు అంబేద్కర్ చౌరస్తా, హనుమకొండ, కరీంనగర్, హుస్నాబాద్, సిద్దిపేట రోడ్లను కలుపుతూ ఉన్న ఈ ప్రాంతంలో ఎవరికి ఇబ్బందులు లేకుండా ఉపాధి అవకాశాలు మెరుగుపడే విధంగా సౌలభ్యాలను, ఈ ప్రాంతంగా ఉండే వెళ్లే ప్రయాణికుల కోసం తన సూచనల మేరకు ఆహ్లాదకరమైన కూడలిగా తీర్చిదిద్దేందుకు కుడా బాధ్యతలు చేపడుతుందన్నారు. ఎల్కతుర్తి మండల కేంద్రాన్ని హనుమకొండ ముఖ ద్వారం గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఇందుకోసం అందరూ సహకరించాలని కోరారు. అభివృద్ధి కోసం అన్ని రాజకీయ పార్టీలను ఆహ్వానించామని పేర్కొన్నారు. ఇందుకు అందరు సలహాలను, సూచనలను ఇవ్వాలన్నారు. ప్రభుత్వ స్థలాలను గుర్తించినట్లయితే ఇక్కడ పారిశ్రామికంగా ఉపాధి అవకాశాలు మరింత మెరుగుపరచడానికి అవకాశం లభిస్తుందన్నారు. ఎల్కతుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అభివృద్ధి చేయాల్సి ఉందని, ఉన్నతీకరించాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో కలెక్టర్, గ్రేటర్ మున్సిపల్ కమిషనర్ లతో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ మొక్కను నాటారు.ఈ కార్యక్రమంలో హనుమకొండ ఆర్డీవోవెంకటేష్, కుడా పీవో అజిత్ రెడ్డి, ఇతర శాఖల అధికారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## నూతనంగా ఎన్నికైన వ్యవసాయ మార్కెట్ పాలకవర్గాన్ని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



**,గంభీరావుపేట సెప్టెంబర్ 23 మన వార్త ప్రతినిధి**
గంభీరావుపేట మండలం సముద్ర లింగాపూర్ గ్రామంలో సోమవారం రోజున గ్రామ కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ కోమిరిశెట్టి,విజయ తిరుపతి, వైఎస్ చైర్మన్ పాతురి,అంజిరెడ్డి, తో పటు డైరెక్టర్లు కొత్తపల్లి, బాల్ రెడ్డి, ,కల్వకుంట్లలక్ష్మణరావు,,అల్లే,రాజం,ఎడబోయిన,ప్రభాకర్, కోట,లింగం,భూక్య,విఠల్ నాయక్,జంగంపల్లి,గంగరాజు గౌడ్,ఉప్పుల,కృష్ణ మూర్తి,వంగ,రాజారాంరెడ్డి,,ఆజం లను సముద్రలింగాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో గ్రామ హనుమాన్ దేవాలయ ఆవరణలో సమావేశం ఏర్పాటు చేసి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు చైర్మన్, వైస్ ఛైర్మన్, డైరెక్టర్ లను పూలమాలలు వేసి,శాలువాలతో ఘనంగా సన్మానించి స్వీట్లు పంపిణీ చేశారు . ముందుగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్,చాకలి,ఐలమ్మ, మహాత్మ గాంధీలకు చైర్మన్ విజయ,వైఎస్ చైర్మన్ అంజిరెడ్డి పార్టీ మండల అధ్యక్షుడు హమీద్ లు పూలమాలలు వేసి, అక్కడి నుండి దప్పులతో ఉరేగింపుగా హనుమాన్ దేవాలయంలో వెళ్లి ప్రత్యేక పూజలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు హమీద్, బీసీరాష్ట్రఅధికారప్రతినిధిపర్స,హనుమాండ్లు,జిల్లా ఉపాధ్యక్షుడు కోమిరిశెట్టి తిరుపతి,జిల్లా ప్రధాన కార్యదర్శి రామచంద్ర రెడ్డి,నాయకులు ఎర్ర,కిషన్ గౌడ్,తాజామాజి ఎంపిటిసి పర్శరాంలు,గ్రామ శాఖ అధ్యక్షుడు కురెళ్ళి, రామచంద్రరెడ్డి,మాజీ సర్పంచ్ పూజం,భూమరాజు,ఎర్ర, వేణుగోపాల్,షానూర్, బొల్లి,మల్లేశం, ఎర్ర,సంతోష్,విజయ్, నాంపల్లి,%ా%,రాజయ్య,రాంరెడ్డి,హిమామ్ సాబ్,తిరుపతి,మారుతి,సంపత్,సత్తయ్య,సాయగౌడ్,సురేష్,బర్కుటి,రాజయ్య,సత్తయ్య,కాశయ్య,సత్తయ్య, నరేందర్,కుదుకల,తిరుపతి, వివిధ గ్రామాల శాఖల అధ్యక్షులు,నాయకులు,మహిళా సమాఖ్య లీడర్లు కుడుకల,రజిత,కొలకాని, రజిత, ఎర్రకావేరిలు, తో పటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## వేములవాడ బస్టాండ్ లో నిర్వహించిన లక్కీడ్రా లో గెలుపొందిన మహిళలకు బహుమతులు అందజేత..

**వేములవాడ, సెప్టెంబర్ 23 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
వేములవాడ బస్ స్టేషన్ నందు లక్కీ డ్రా తీయడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కరీంనగర్ ఉమ్మడి జిల్లా లీగల్ మెట్రాలజీ రూపేష్ కుమార్ చే డ్రా తీయడం జరిగింది, డిపో మేనేజర్ మాట్లాడుతూ మహిళలు వేములవాడ నుండి సికింద్రాబాద్ వెళ్లేవారు తమ టికెట్పై పేరు సెల్ నెంబర్ రాసి గిఫ్ట్ బాక్స్ లో వేయగలరు 15 రోజులకు ఒకసారి విలువైన బహుమతులు పొందగలరు ఈ నెలలో బహుమతి పొందిన వారు ఈ ఇందిరా సిరిసిల్ల రెండో బహుమతి విజయలక్ష్మి మూడో బహుమతి శ్రీలత వేములవాడ వారికి అందజేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ పిఆర్ఓ శ్రీనివాస్ యాదవ్ బస్ పాస్ శ్రీనివాస్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# వందరోజుల మోడీ పాలనలో ఒరిగింది శూన్యం




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 23( మన వార్త ప్రతినిధి )**
కేంద్రంలోని 3.0 నరేంద్ర మోడీ ప్రభుత్వం ముచ్చటగా మూడోసారి అధికారం చేపట్టి వంద రోజులు దాటిందని,ఈ వంద రోజుల పాలనలో దేశ ప్రజలకు ఒరగబెట్టింది ఏమీ లేదని భారత కమ్యూనిస్టు పార్టీ – %జూ×% నారాయణ పేట జిల్లా కార్యదర్శి కొండన్న విమర్శించారు.జాతీయ కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు నారాయణ పేట జిల్లా కేంద్ర అంబేద్కర్ చౌరస్తాలో ఏఐటీయూసీ సిఐటియు ఐఎఫ్టియు తదితర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమం ని ఉద్దేశించి కొండన్న మాట్లాడుతూ. 1.0, 2.0 ల హయాంలో ఘోరంగా విఫలమైన కేంద్ర ల సర్కారు, 3.0 ఏర్పడిన వంద రోజులకు కూడా దేశ ప్రజలకు ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి కూడా అమలు చేయడం లేదని, ఆశ్రిత పక్షపాతం తో అధికారాన్ని దుర్వినియోగం చేయడం తప్ప సమ బావన లేదని, అందుకు నిదర్శనం బడ్జెట్లో ఉత్తర ప్రదేశ్, గుజరాత్ తర్వాత కేంద్ర ప్రభుత్వం కి మద్దతు ఇచ్చిన ఆంధ్ర ప్రదేశ్ బీహార్ (ఆంధ్ర బాబు– బిహార్ బాబు) లకు ఇచ్చిన బడ్జెట్ నిధులకు సమానంగా ఏ రాష్ట్రానికి కూడా ఇవ్వలేదని, ఇటీవల తెలుగు రాష్ట్రాల్లో కురిసిన భారీ వర్షాలకు రైతుల పంటలు మునిగిపోయి లక్షలాది ఎకరాలలో పంట నష్టం జరిగినా, వందలాది మంది చనిపోయినా, వేలాది ఇళ్లు కూలిపోయినా, తెలంగాణ రాష్ట్రంఅతలాకుతలమైనప్పటికీ కూడా నేటికీ ఒక రూపాయి కూడా సహాయం చేయలేదని, ప్రచార పటా టోపం తప్ప తెలంగాణకు పైసా కూడా ఇవ్వలేదని ఆయన ఆరోపించారు.ఇప్పటికైనా 3.0 నరేంద్ర మోడీ ప్రభుత్వం పక్షపాత రహితంగా పరిపాలన చేస్తూనే 50 కోట్ల మందికి పైగా ఉన్న అసంఘటిత రంగ కార్మికులకు భరోసాగా నిలవాలని, పెట్టుబడిదారుల ప్రయోజనాలకు అనుగుణంగా రూపొందించిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని కొండన్న డిమాండ్ చేశారు.కార్యక్రమంలో ఏఐటీయూసీ సిఐటియు ఐఎఫ్టియు నాయకులు, సి పి ఐ ఎం జిల్లా కార్యదర్శి వెంకట్రాంరెడ్డి, నరసింహులు, బలరాం, బోయిన్పల్లి రాము, కాశప్ప తదితరులు పాల్గొన్నారు.